ఆశీర్వదించండి..బిడ్డలా సేవ చేస్తా

- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత
- కంటోన్మెంట్ ఏడోవార్డులో నివేదిత ప్రచారానికి జననీరాజనాలు

ఏడో వార్డు ప్రచారంలో బస్తీవాసులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

బొల్లారం,మే 3:బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు.శుక్రవారం ఏడో వార్డు పరిధిలోని నెహ్రూ సెంచ్యునరీ ,గన్‌రాక్ కాలనీలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజినీతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.దివంగత సాయన్న కుమార్తె నివేదిత వెంటే మేము..అంటూ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ..కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు.పథకాలన్ని బంద్ చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు.బీఆర్ఎస్ అంటేనే పథకాల పార్టీ అని గుర్తు చేశారు.తనను గెలిపిస్తే సాయన్న మాదిరిగానే అనునిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు.కంటోన్మెంట్ ప్రజలంతా తనను సొంత కుటుంబ సభ్యురాలిగా భావించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యామ్ కుమార్,కేబీ శంకర్ రావు, యశ్వంత్,రాజిరెడ్డి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మీకు సలాం..మాకు ఓటు


గన్‌రాక్ కాలనీలో ముస్లిం మహిళలకు కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత,పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజినీ

ఆడబిడ్డకు.. స్వాగతం

బస్తీలో నివేదితకు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళ

కొబ్బరి బొండాలు కొడుతూ..ఓటు అభ్యర్థిస్తున్న నివేదిత


నువ్వే ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెడుతావు బిడ్డా అంటూ.. ఆశీర్వదిస్తున్న ముస్లిం దంపతులు

నివేదితను భారీ మెజార్టీతో

గెలిపించుకుందాం

'మన బస్తీ, మన నివేదిత సాయన్న' కార్నర్ మీటింగ్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డి

కంటోన్మెంట్ నాలుగో వార్డులో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, బస్తీ వాసులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ తదితరులు

మారేడ్‌పల్లి, మే 3: కంటోన్మెంట్ ప్రజలకు 30 ఏండ్లుగా సేవలందించిన దివంగత ఎమ్మెల్యే జి. సాయన్నను గుర్తు చేసుకుంటూ...ఆయన కుమార్తె బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. నివేదితను ప్రజలందరూ ఆశీర్వదించి ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ నాలుగోవ వార్డు లోని లక్ష్మీనగర్ బొడ్రాయి సమీపంలో 'మన బస్తీ, మన నివేదిత సాయన్న' కార్నర్ మీటింగ్ మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రసంగించారు. కంటోన్మెంట్ అంటే సాయన్న అని, సాయన్న అంటే కంటోన్మెంట్ అని అన్నారు. ఒకే సంవత్సరంలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరిని కోల్పోయిన బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత కంటోన్మెంట్ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులంటూ..ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ.. మీ ముందు కొచ్చిందన్నారు. కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలపై మన అభ్యర్థి నివేదితకు మంచి పట్టుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు.

రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జి. నివేదితలను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు యాదగిరి, వినోద్, కిరణ్, రాంమోహన్, ఆనంద్, గణేష్, మహేష్, దశరథ్, విజయలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సజీవయ్యనగర్‌లో ఈవీఎం నమూనాతో ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు

చిన్నతోకట్టలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నేడు

'మాదిగల మహాధర్నా'

బన్సీలాల్‌పేట్, మే 3 : లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు ఇవ్వకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వద్ద శనివారం 'మాదిగల మహాధర్నా సభ' నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాదిగ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బన్సీలాల్‌పేట్‌లో జరిగిన హైదరాబాద్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి సామాజిక వర్గానికి 8 సీట్లు ఇప్పించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన రాజకీయ ఎదుగుదలకు కారణమైన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇప్పించకుండా దారుణంగా అవమానించారన్నారు.ఉదయం 10 గంటలకు జరిగే 'మాదిగల మహాధర్నా సభ'కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరవుతారని తెలిపారు.

బాల్య వివాహాలు

చట్టరీత్యా నేరం

బన్సీలాల్‌పేట్, మే 3 : బాల్య వివాహాలను అరికట్టాలని, వాటిని ఎవరు ప్రోత్సహించినా అది చట్టరీత్యా నేరమని, నిబంధనలను ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయెన్స్ పార్ట్‌నర్ ఎస్.నాగరాజ అన్నారు. తాజాగా, ఒక కేసులో రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో కార్పొరేటర్లు తమ డివిజన్‌లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తాము బల్దియా కమిషనర్‌ను కలిసి కోరామని తెలిపారు.

దివ్యాంగుడి ఇంటికెళ్లి ఓటు వేయించిన కలెక్టర్

కార్వాన్, మెహదీపట్నం, మే 3 : పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా తొలిసారి వృద్ధులు, దివ్యాంగుల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ ఫ్రం హోం అవకాశాన్ని కల్పించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గ పరిధిలో 121 మంది దివ్యాంగులకు ఓట్ ఫ్రం హోంకు అర్హత ఉన్నట్లు తెలిపారు.

కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు కేటాయిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బొల్లారంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్

బొల్లారం,మే 3:కంటోన్మెంట్ నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలతో పాటు,పేదలకు 6000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి,కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు,జయ ప్రకాష్,వెన్నెల గద్దర్,నరసింహన్,బాల్‌రాజు,ఖదీర్‌వన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చలేకనే..తెరపైకి రిజర్వేషన్ల అంశం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కంటోన్మెంట్, మే 3: ఇచ్చిన హామీలు నెరవేర్చలేకనే రేవంత్‌రెడ్డి రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం పదవికి ఎసరు వస్తుందనే మల్కాజిగిరిలో ఎలా అయినా గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆదివారం జరగబోయే అమిత్‌షా సభకు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గం నుండి ప్రజలు వేలాదిగా తరలి వచ్చి సాయంత్రం 5 గంటలకు సభను విజయవంతం చేయాలని ఈటల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ అమిత్‌షా తెలంగాణ ప్రచారానికి వచ్చినప్పుడు 12 సీట్లలో గెలుస్తున్నామని సర్వేల ద్వారా తెలిసిందని చెప్పారు. ప్రధాని మోదీ మల్కాజిగిరిలో రోడ్‌షో ర్యాలీని చూసి మంత్రముగ్ధులైపోయారని గుర్తు చేశారు.

గడప గడపకు బీజేపీ

గడప గడపకు మొక్కుతూ బీజేపీ అభ్యర్థి విజయానికి కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం మూడో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబేద్కర్ సొసైటీలో కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి శ్రీకిషన్ మాదిగ గడప గడపకు మొక్కుతూ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సునీల్‌కుమార్, అజిత్ కళ్యాణ్, మూడో వార్డు బూత్ ఇన్‌చార్జి రేణుక పాల్గొన్నారు. – కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఐదో వార్డు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు పెద్దాల నర్సింహ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీ కండువా కప్పి నర్సింహను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. – మారేడ్‌పల్లి

ఉద్యోగానికి నైపుణ్యత

శిక్షణ అవసరం

నిరుద్యోగులకు అవగాహన కల్పిస్తున్న ఓయు సహాయ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాజేందర్

బన్సీలాల్‌పేట్, మే 3 : కేవలం డిగ్రీ పట్టా ఉంటే ఉద్యోగం దొరకదని, వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటేనే సరైన జాబ్ సంపాదించుకోవచ్చని ఉస్మానియా విశ్వవిద్యాలయం, పీజీ కళాశాల కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కందుకూరి రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన భోలక్‌పూర్‌లోని అప్సా, టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఉచిత నైపుణ్యత శిక్షణా కోర్సు అభ్యసిస్తున్న నిరుద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పీడ్ టైపింగ్, ఇంటర్నెట్ వాడకం లాంటి కనీస పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో స్మార్ట్ శిక్షణా కేంద్రం మేనేజర్ షేక్ మౌలా, సిబ్బంది హరిప్రకాశ్, జయ శ్రీ, విజయ్ ప్రతాప్, మహిత పాల్గొన్నారు.

'నయవంచన' పుస్తకావిష్కరణ

చిక్కడపలి: తెలంగాణ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన 'నయవంచన' 10 ఏండ్ల నిరంకుశపాలన, 10 దారుణ మోసాలు అనే పుస్తకాన్ని శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలకపల్లి రవి హాజరై ఆవిష్కరించారు.

పద్మారావుగౌడ్‌కు హారతులు పడుతున్న మహిళ

పాదయాత్ర చేస్తూ..ఓట్లను అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే తలసాని

బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అరుణ్‌జ్యోతి కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు – బన్సీలాల్‌పేట్

బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా భోలక్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, వెంకటరమణ


రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్టలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బేగంపేట్, మే 3: సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని నల్లగుట్ట మసీదు, బిలాల్ మసీదు ప్రాంతాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రతి సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ఎంపీ అభ్యర్థి పద్మారావు స్థానికంగా ఉండే వ్యక్తి కాబట్టి ఎంపీగా గెలిపిస్తే స్థానిక సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

వెస్లీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్

కంటోన్మెంట్, మే 3: హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి సికింద్రాబాద్ వెస్లీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్, కంటోన్మెంట్ బోర్డు కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్, రోనాల్డ్ రాస్, శ్రీనివాస్ రెడ్డిలకు స్ట్రాంగ్ రూమ్‌లలో చేసిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓటింగు తదితర అంశాలను వివరించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, పోలీసు అధికారులు, ఇతర ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు మధుకర్ నాయక్ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఈనెల 8 వరకు ప్రతిరోజూ ఉదయం 7.30 నుంచి సాయంత్రం 5గంటలవరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.

భారత్‌కు చెస్ క్రీడాకారులను అందించడమే లక్ష్యం

బేగంపేట్, మే 3: చెస్ క్రీడలో విశ్వ విజేతలను భారత్‌కు అందించడమే ఇండియన్ చెస్ మాస్టర్స్, ఏకాగ్ర చెస్ అకాడమీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సోషల్ యాక్టివిస్ట్, కొల్లాపూర్, రత్నగిరి ఫౌండేషన్ వైస్ చైర్మన్ అరుణ్ జూపల్లి అన్నారు. శుక్రవారం బేగంపేట్‌లోని ఇండియన్ చెస్ మాస్టర్స్ సెంటర్‌లో గ్రాండ్ మాస్టర్ కోచింగ్ క్యాంపు నువారు ప్రారంభించారు. ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించి భవిష్యత్‌లో గ్రాండ్ మాస్టర్‌లుగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ దీపన్ చక్రవర్తి, కోచ్ చైతన్య సురేష్, ప్రవంతిగుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్ ప్రచారానికి బ్రహ్మరథం

సికింద్రాబాద్/అడ్డగుట్ట,మే 3:సికింద్రాబాద్ పార్లమెంట్‌పై ఈసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు.శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట డివిజన్ రియో పాయింట్ హోటల్, సీతాఫల్ మండి డివిజన్ మైలార్‌గడ్డ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. సికింద్రాబాద్ కార్పొరేటర్లు శైలజ, హేమ, ప్రసన్నలక్ష్మి ,సునీత, నాయకులు రాజీవ్‌సాగర్, రాజా సుందర్,సుంకు రాంచందర్, కిరణ్‌గౌడ్, రామేశ్వర్‌గౌడ్, త్రినేత్రగౌడ్‌లతో కలిసి రోడ్డుషోలో పాల్గొన్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈసందర్భంగా పద్మారావు మాట్లాడుతూ.....సికింద్రాబాద్‌లో గులాబీ జెండాను ఎగుర వేసి చరిత్రను లిఖిస్తామని పద్మారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రజలు తమకు అడుగడుగున్నా బ్రహ్మరథం పడుతున్నారని ,ప్రజల నుంచి వచ్చే స్పందన చూస్తుంటే సికింద్రాబాద్‌లో తమ విజయం ఖాయమైందన్నారు.

హైదరాబాద్ ఆర్చ్ డయాసిస్ బిషప్ కార్డినల్ పూల ఆంథోనీని బీజేపీ సికింద్రాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థులు జి. కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్, మాధవీలత, కంటోన్మెంట్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంశీ తిలక్‌లు ఆయనను కలిశారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని ఎస్పీ రోడ్డు లోని బిషప్ హౌస్‌లో ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – మారేడ్‌పల్లి